అక్షరశక్తి
The Power of Pen
Evening Daily
సంపుటి: 20 | సంచిక: 283 | వరంగల్ | శుక్రవారం, 14 ఆగస్టు 2026 | పేజీలు: 7




స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల శుభ సందర్భంగా తెలంగాణలో రేషన్ కార్డుదారులకు స్మార్ట్ కార్డులను పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గం సమావేశం నిర్ణయించింది. ముఖ్యమంత్రి అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. గతంలో రాష్ట్రంలో 2 కోట్ల 81 లక్షల మంది రేషన్ కార్డు లబ్ధిదారులుంటే, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్తగా రేషన్‌కార్డులు జారీ చేసి 62 లక్షల మందికి లబ్ధి చేకూర్చింది. రాష్ట్రంలో ఈరోజుకు మొత్తం 3 కోట్ల 42 లక్షల మంది రేషన్ లబ్ధిదారులు ఉండగా, వారందరి స్మార్ట్ రేషన్ కార్డుల జారీకి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.

- అక్షరశక్తి, హైదరాబాద్



# స్మార్ట్ రేషన్ కార్డులు..

## పంద్రాగస్టునాడు రేషన్ కార్డుదారులకు పంపిణీ చేయాలి

## రాష్ట్రంలో మొత్తం 3 కోట్ల 42 లక్షల మంది రేషన్ లబ్ధిదారులు

## డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0

## ఏడు రకాల సన్న ధాన్యం సాగును ప్రోత్సహించాలి

## హైదరాబాద్‌ను గ్రీన్ సిటీగా మార్చేందుకు కార్యాచరణ

## సీఎం రేవంత్ అధ్యక్షతన మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు

5

# ములుగు నియోజకవర్గంలో నీటి సమస్యకు పరిష్కారం

- 108 గ్రామాలు, ఆవాసాల్లో మిషన్ భగీరథ పనులకు ఆమోదం
- రూ.20.96 కోట్ల మంజూరు చేసిన ప్రభుత్వం




6



# పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణ



అక్షరశక్తి, హైదరాబాద్ : సామాజిక సంస్కర్తలు, విద్యా ప్రదాతలు స్వర్గీయ మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే దంపతుల విగ్రహాలను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. నెక్లెస్ రోడ్, హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్ ఎదురుగా ఏర్పాటు చేసిన వారి విగ్రహాలను ఆవిష్కరించి ఆ మహనీయులకు పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## రామప్పను సందర్శించిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్



**అక్షరశక్తి,వెంకటాపూర్:** పాలంపేట గ్రామంలో యూనెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు అధ్యక్షులు బాదం ప్రవీణ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు సాధారంగా ఆహ్వానించగా ఆయన రామలింగేశ్వర స్వామి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతేకాకుండా ఆయన పంచామృతలతో రామలింగేశ్వర స్వామికి అభిషేకం నిర్వహించారు. అనంతరం అర్చకులు శాలువాతో సన్మానించి వారికి స్వామి వారి ఆశీర్వచనాలు, తీర్థప్రసాదాలను అందజేశారు . ఈ కార్యక్రమంలో ఆయన వెంట రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కోశాధికారి ఎలగందుల మోహన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్ లు పాల్గొన్నారు.

## పద్మాక్షి ప్రాంగణంలో వేదిక నిర్మాణానికి భూమిపూజ



**అక్షరశక్తి, హను-మకొండ:** పద్మాక్షి రోడ్డులోని సిద్ధేశ్వర-పద్మాక్షి ప్రాంగణంలోని రామలీల మైదానంలో గుట్ట పక్కన ఉన్న ఖాళీ స్థలంలో డయాస్ వేదిక నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. గత ఏడాది దసరా ఉత్సవ సమితి కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఇచ్చిన హామీలో భాగంగా ఈ వేదికను ఏర్పాటు చేస్తున్నారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తన సొంత నిధుల నుంచి రూ.5 లక్షలు కేటాయించడంతో వేదిక నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. దసరా ఉత్సవాలు, ఇతర ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఈ వేదిక ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఉత్సవ సమితి సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షులు రావుల సుదర్శన్, కమిటీ సభ్యులు పులి రజనీకాంత్, కనుకుంట్ల రవి కుమార్, చీకటి ప్రకాష్, పూలగంధం రాజారాం, మాజీ కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, వేముల శ్రీనివాస్, కానుగంటి శేఖర్, బోడ దిన్న, పుప్పాల ప్రభాకర్, శ్రీమాన్, యువజన నాయకులు తోట పవన్, వీరస్వామి, పోలు లక్ష్మణ్, బొంత రామకృష్ణ పాల్గొన్నారు. అలాగే కాలనీ పెద్దలు గందే కృష్ణ, విజయకుమార్, పల్లపు యుగంధర్, గోదాసు శ్రీనివాస్ తదితరులు హాజరై భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. వేదిక నిర్మాణానికి నిధులు కేటాయించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి ఉత్సవ సమితి సభ్యులు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా హర్ ఘర్ తిరంగా

అక్షరశక్తి,హనుమకొండ: కుమార్‌పల్లిలోని విజన్ ప్లే స్కూల్‌లో శుక్రవారం హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ హాజరై విద్యార్థులకు దేశభక్తి, జాతీయ భావాలపై సందేశమిచ్చారు. విద్యార్థులు 25 మీటర్ల జాతీయ జెండాను ప్రదర్శిస్తూ దేశభక్తి నినాదాలు చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటా జాతీయ జెండాను ఎగురవేస్తామని విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు దీప్తి, ఉపాధ్యాయులు అంజుమ్ బేగం, నుస్రత్, ఫర్హాన, జోత్స్న, యమున, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.



# పరకాలపై ప్రభుత్వ నిర్లక్ష్యం

- ఆస్పత్రి ఉంది.. వైద్యం లేదు!
- కాలేజీలు లేవు.. ఉద్యోగాలు లేవు!
- బీజేపీ నేతల మండిపాటు





**అక్షరశక్తి, పరకాల:** ఈ నెల 16న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరకాల పర్యటన నేపథ్యంలో నియోజకవర్గంలోని ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై బీజేపీ పరకాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్‌రావు, రాష్ట్ర నాయకుడు డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

పరకాలలో వైద్య, ఇంజినీరింగ్, నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న పాలిటెక్నిక్ కళాశాలను ఇంజినీరింగ్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. పరకాలలో నిర్మించిన 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రిలో పూర్తిస్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని నాయకులు కోరారు. వైద్య పరికరాలు, మౌలిక వసతులు, పరీక్షలకు అవసరమైన రసాయనాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. నడికూడ మండలం ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా పూర్తిస్థాయి పోలీస్‌స్టేషన్, ప్రభుత్వ ఆస్పత్రి లేకపోవడం బాధాకరమని బీజేపీ నాయకులు అన్నారు. తక్షణమే ఈ రెండు సౌకర్యాలు కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. ప్రొఫెసర్ జయశంకర్ స్వగ్రామమైన అక్కంపేటను రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన హామీని సీఎం నిలబెట్టుకోవాలని కోరారు.

పరకాల చారిత్రక నేపథ్యం, అమరవీరుల త్యాగాలను గుర్తించి అమరవీరుల జిల్లాగా ప్రకటించాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్ డిమాండ్ చేశారు. గతంలో రేవంత్‌రెడ్డి పరకాలను జిల్లాగా ఏర్పాటు చేయడానికి సహకరిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. సీఎం పర్యటనలో సమస్యల పరిష్కారంపై స్పష్టమైన హామీలు ఇవ్వాలని బీజేపీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆర్.పి. జయంత్ లాల్, దేవునూరి మేఘనాథ్, పరకాల కౌన్సిలర్లు కుక్కల విజయ్, పూర్ణాచారి, ఆకుల శ్రీధర్, జిల్లా కోశాధికారి ఎర్ర రామన్న, రాష్ట్ర నాయకులు కాచం గురు ప్రసాద్, మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్, కాసగాని రాజ్ కుమార్, ఉప్పుల శ్రీకాంత్ రెడ్డి, జాగీరపు రాంప్రసాద్, దేవరుప్పుల చంద్రమోహన్, లాదెల ప్రభాకర్, కొంగ రవి, పరకాల పట్టణ ఉపాధ్యక్షులు మిడిదొడ్డి నరేష్, ప్రధాన కార్యదర్శులు సంగా పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, దంచనాదుల కిరణ్, జిల్లా నాయకులు ఉడుత చిరంజీవి, దుబాసి కృష్ణ ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య, మాజీ కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, బాసాని సోమరాజు, దంచనాదుల సత్యనారాయణ, మెంతుల సురేష్, వెలిశెట్టి శారద, బూత్ అధ్యక్షులు పిట్ట కిషోర్, ముత్యాల దేవేందర్, బొచ్చు నరేందర్, రంతు, ప్రదీప్ రెడ్డి, శ్రవణ్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెడికల్, ఐఐటీ సీట్ల సాధనే మోషన్ కాలేజీ లక్ష్యం







**అక్షరశక్తి,హన్మకొండ:** నయీమ్‌నగర్‌లోని బ్లిస్ బ్యాంకెట్ హాల్‌లో మోషన్ ఐఐటీ, నీట్ కాలేజీ ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ విద్య కీలకమని, ఈ దశలోనే లక్ష్యాన్ని ఎంచుకుని కష్టపడి చదివే వారు జీవితంలో రాణిస్తారని అన్నారు. అపజయాలకు కుంగిపోకుండా సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు ఐఐటీ, నీట్‌లో సీట్లు సాధించడమే లక్ష్యంగా మోషన్ విద్యాసంస్థను హన్మకొండలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కోటా రాజస్థాన్‌కు చెందిన అధ్యాపకులతో బోధన, అక్కడి నుంచి ప్రత్యేక ప్రోగ్రామ్‌లు, స్టడీ మెటీరియల్ అందిస్తున్నామని, తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేశంలోని ప్రతిష్టాత్మక ఐఐటీ, ఎన్ఐటీ కళాశాలల్లో సీట్లు సాధించిన ఐదుగురు విద్యార్థులను, మెడిసిన్ సీట్లు సాధించిన ముగ్గురు విద్యార్థులను రూ.5 వేల ప్రోత్సాహక బహుమతితో పాటు శాలువా, షీల్డ్‌తో సత్కరించి అభినందించారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి, జానపద, ఆధ్యాత్మిక





నృత్యాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ పెరుమాండ్ల అనిల్ గౌడ్, ప్రిన్సిపాల్ మారపల్లి సమ్మయ్య, అధ్యాపకులు నాగ శ్రీనివాస్, శ్రవణ్, వినయ్ చంద్ర, బిక్షపతి, భవాని, సిబ్బంది శనిగరపు సుమన్, తాల్లపెల్లి రమేష్‌గౌడ్, మండల రాజు, అరుణ, మౌనిక, వంశీ, నాగరాజు, మమత, అనిల్, భాస్కర్, యూసుబ్‌తో పాటు 300 మంది విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అఖిలభారత గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం

# జాతీయ కమిటీకి కేంద్రం గుర్తింపు

- గ్రామీణ తపాల ఉద్యోగులను 8వ పే కమిషన్‌లో చేర్చాలి
- సంఘం జాతీయ అధ్యక్షుడు బొద్దున వెంకటేశ్వర్లు




**అక్షరశక్తి, హనుమకొండ :** గ్రామీణ తపాల ఉద్యోగులకు న్యాయమైన వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం వారిని 8వ పే కమిషన్ పరిధిలోకి తీసుకురావాలని అఖిలభారత గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షుడు బొద్దున వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. హనుమకొండ బాలసముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2026 మే 23 నుంచి 25 వరకు తమిళనాడు రాష్ట్రంలోని కృష్ణగిరిలో జరిగిన అఖిలభారత గ్రామీణ తపాల ఉద్యోగుల సంఘం జాతీయ మహాసభల్లో నూతన జాతీయ కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం, తపాలశాఖ జూలై 14న అధికారికంగా ఆ కార్యవర్గాన్ని ఆమోదిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని వెల్లడించారు.
తెలంగాణ పోస్టల్ సర్కిల్‌కు చెందిన హనుమకొండ డివిజన్ గర్మిళ్లపల్లి బ్రాంచ్ పోస్టుమాస్టర్‌గా పనిచేస్తున్న బొద్దున వెంకటేశ్వర్లు వరుసగా రెండోసారి ఆలిండియా అధ్యక్షుడిగా ఎన్నిక కావడం తెలంగాణకు గర్వకారణమని పేర్కొన్నారు. తమిళనాడుకు చెందిన సి.కె. సుబ్రమణి జనరల్ సెక్రటరీగా కొనసాగుతున్నారని తెలిపారు.
నూతన జాతీయ కార్యవర్గంలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన సీబీ తివారి, పశ్చిమ బెంగాల్‌కు చెందిన సజురూల్ ఇస్లాం వర్కింగ్ ప్రెసిడెంట్లుగా, జార్ఖండ్‌కు చెందిన అజయ్ కుమార్ సింగ్, బిహార్‌కు చెందిన మధురా సింగ్, మధ్యప్రదేశ్‌కు చెందిన రామ్‌సింగ్ ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారని వివరించారు. అలాగే మహారాష్ట్రకు చెందిన ఏ.బి. రావత్, కేరళకు చెందిన గోపాల్ కృష్ణ నాయర్, హర్యానాకు చెందిన విజయ్ శర్మ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీలుగా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన నారాయణ్ చౌదరి ట్రెజరర్‌గా, పంజాబ్‌కు చెందిన జస్బీర్ సింగ్ అసిస్టెంట్ ట్రెజరర్‌గా బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. గ్రామీణ తపాల ఉద్యోగులకు 8వ పే కమిషన్ ప్రయోజనాలు, మెడికల్ సౌకర్యం, గ్రూప్ ఇన్సూరెన్స్, రూ.10 లక్షల గ్రాట్యుటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్, పదవీ విరమణ అనంతరం పెన్షన్‌తో పాటు వైద్య సదుపాయాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఉద్యోగుల హక్కుల కోసం పోరాడినందుకు అకారణంగా విధుల నుంచి తొలగించబడిన సంఘం మాజీ జనరల్ సెక్రటరీ ఎస్.ఎస్. మహాదేవయ్యను వెంటనే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జాతీయస్థాయి నూతన కార్యవర్గాన్ని అధికారికంగా ఆమోదించిన కేంద్ర ప్రభుత్వం, తపాలశాఖకు సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని బొద్దున వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో హన్మకొండ డివిజన్ అధ్యక్షుడు జె.బాపూజీ , సెక్రటరీ పెరుమాండ్ల తిరుపతి, ఆనందం కోశాధికారి, పి శ్రీలత, జె శ్రీనివాస్, ఎండి అజీజ్, బోగా స్వామి, పిట్టల అశోక్, జి రాజ్ కుమార్, ఎండి యూసుఫ్ ఉద్దీన్, ఎండి అఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనలో లోటుపాట్లకు తావివ్వొద్దు

- అధికారులు అప్రమత్తంగా బాధ్యతలు నిర్వర్తించాలి.
- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.



**అక్షరశక్తి, ములుగు:** ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా, అధికారులు అప్రమత్తంగా ఉంటూ తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటిడిఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి ఈ నెల 16వ తేదీన ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో చేపడుతున్న ఏర్పాట్ల పురోగతిపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని, విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది డ్యూటీ పాసులు, గుర్తింపు కార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. మేడారం వనదేవతల ప్రాంగణం, పరిసర ప్రాంతాలు, నూతన కలెక్టరేట్, పైలాన్, గట్టమ్మ ఆలయ ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మేడారంలో వనదేవతల దర్శనం, తులాబారం, పించన్ల పంపిణీ కార్యక్రమాలతో పాటు నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవం, సభా ప్రాంగణంలో చేపట్టాల్సిన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని తెలిపారు.\ ప్రతి అధికారికి అప్పగించిన బాధ్యతపై పూర్తి అవగాహన ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా సమన్వయంతో, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీవో కృష్ణవేణి, డీఆర్వో రవికుమార్, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## 5 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత




**అక్షరశక్తి, భూపాలపల్లి:** ఘనపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో అక్రమంగా నిల్వ చేసిన సుమారు 5 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని సీసీఎస్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో రవినగర్‌కు చెందిన తుర్పాటి రాజశేఖర్ (30) ను అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ సమాచారంతో సీసీఎస్ బృందం తనిఖీలు చేపట్టగా రాజశేఖర్ వద్ద బియ్యం నిల్వ ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకుంది. నిందితుడితో పాటు బియ్యాన్ని తదుపరి చర్యల కోసం ఘనపురం పోలీసులకు అప్పగించారు. పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేయడం, తరలించడం, విక్రయించడంపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

## పరకాల అభివృద్ధిపై స్పష్టమైన హామీలు కావాలి







**అక్షరశక్తి,పరకాల:** ఈనెల 16న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరకాల పర్యటనకు వస్తున్న నేపథ్యంలో స్పష్టమైన హామీలు ఇవ్వాలని కాళీ ప్రసాద్ రావు డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని పెండింగ్ సమస్యలు, అభివృద్ధి అంశాలపై బీజేపీ పరకాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల కాంటెస్ట్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్‌రావు, రాష్ట్ర నాయకులు డా. సిరంగి సంతోష్‌కుమార్ పాల్గొన్నారు. పరకాలను ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చేసి మెడికల్, ఇంజనీరింగ్, నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేయాలని, ప్రస్తుత పాలిటెక్నిక్‌ను ఇంజనీరింగ్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేయాలని కాళీ ప్రసాద్‌రావు డిమాండ్ చేశారు. పరకాలలో నిర్మించిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తి స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని, అవసరమైన వైద్య పరికరాలు, మౌలిక వసతులు, రక్త పరీక్షలకు అవసరమైన రియాజెంట్లు అందుబాటులో ఉంచాలని కోరారు. నడికూడ మండలానికి ప్రభుత్వ ఆసుపత్రి, పూర్తిస్థాయి పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని, ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్వగ్రామమైన అక్కంపేటను రెవెన్యూ గ్రామంగా ప్రకటించి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. పరకాల అభివృద్ధిపై రాజకీయాలకు అతీతంగా మేధావులు, వైద్యులు, వ్యాపారులు, విద్యావేత్తలు, ప్రజా సంఘాలు, విలేకరులతో సమావేశం నిర్వహించి దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని సూచించారు. పరకాల చారిత్రక నేపథ్యం, అమరవీరుల త్యాగాలను గుర్తించి పరకాలను అమరవీరుల జిల్లాగా ప్రకటించాలని డా. సిరంగి సంతోష్‌కుమార్ కోరారు. గతంలో రేవంత్‌రెడ్డిని కలిసి పరకాలను జిల్లాగా ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేసిన విషయాన్ని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి పర్యటనలో నియోజకవర్గ సమస్యలపై సానుకూలంగా స్పందించి స్పష్టమైన హామీలు ఇవ్వాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆర్.పీ. జయంత్‌లాల్, దేవునూరి మేఘనాథ్, పలువురు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కిట్స్‌లో కృత్రిమ మేధస్సుపై నిపుణుల మాస్టర్‌క్లాస్

**అక్షరశక్తి, హసన్‌పర్తి :** కిట్స్ వరంగల్ ప్రాంగణంలో కృత్రిమ మేధస్సు, ఐటీ రంగంలో మారుతున్న నైపుణ్యాలపై ఎల్‌టీఐ మైండ్‌ట్రీ సంస్థ ఆధ్వర్యంలో రెండు గంటల నిపుణుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ, ఉద్యోగ నియామకాల విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 2027లో బీటెక్ పూర్తి చేయనున్న 400 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఎల్‌టీఐ మైండ్‌ట్రీ ప్రిన్సిపల్ డైరెక్టర్ బ్రహ్మ ముత్య, ప్రతిభా నియామకాల విభాగం ప్రాంతీయ అధిపతి మాచర్ల కిరణ్‌కుమార్ విద్యార్థులకు పరిశ్రమలో కృత్రిమ మేధస్సు ప్రభావం, నైపుణ్యాల్లో వస్తున్న మార్పులపై వివరించారు. సాంప్రదాయ కోడింగ్ నుంచి కృత్రిమ మేధస్సు ఆధారిత అభివృద్ధి, ప్రాంప్ట్ ఇంజినీరింగ్, సమస్య పరిష్కార నైపుణ్యాల వైపు పరిశ్రమలు మారుతున్నాయని తెలిపారు. ప్రపంచ ఐటీ సంస్థల్లో కృత్రిమ మేధస్సు ఆధారిత ప్రాజెక్టులు, స్వయంచాలక వ్యవస్థల వినియోగం పెరుగుతోందని వివరించారు. కిట్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక్‌రెడ్డి మాట్లాడుతూ 202526 విద్యా సంవత్సరంలో 671 మంది విద్యార్థులు ప్రాంగణ ఉద్యోగ నియామకాలు సాధించారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల యాజమాన్య ప్రతినిధులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రావణ మాసం తొలి శుక్రవారం..

**భద్రకాళీ అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు**



**అక్షరశక్తి,వరంగల్:** మహానగరంలోని చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రావణ మాసం తొలి శుక్రవారం సందర్భంగా భక్తుల సందడి నెలకొంది. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి భద్రకాళీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ఓడిబియ్యం సమర్పించి, చీరలు సమర్పించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం కార్యనిర్వహణాధికారి రామల సునీత ఆధ్వర్యంలో ప్రత్యేక క్యూలైన్లు, మంచినీటి సదుపాయం, ప్రసాద వితరణ వంటి ఏర్పాట్లు చేశారు. శ్రావణ మాసం తొలి శుక్రవారం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ట్రెజరీ అండ్ అకౌంట్స్ శాఖ అదనపు డైరెక్టర్ పద్మజ తదితర ప్రముఖులు భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలను బహూకరించి ప్రసాదాలను అందజేశారు. భక్తుల రద్దీ నేపథ్యంలో ఆలయ సిబ్బంది, నిర్వాహకులు భక్తులకు సౌకర్యాలను కల్పిస్తూ దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు.



# విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం 19న మహాధర్నా



**అక్షరశక్తి,హనుమకొండ:** విద్యుత్ ఉద్యోగులు, ఇంజనీర్లు, ఆర్టిజన్, అన్ మాన్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం, విద్యుత్ సంస్థల యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ పవర్ ఎంప్లాయీస్, ఇంజనీర్స్ అసోసియేషన్ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 19న హైదరాబాద్‌లోని విద్యుత్ సౌధ ఎదుట జేఏసీ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. మహాధర్నాకు సంబంధించిన నోటీసును శుక్రవారం హనుమకొండ నక్కలగుట్టలోని విద్యుత్ భవన్‌లో ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డికి జేఏసీ నాయకులు అందజేశారు. అనంతరం ఎన్పీడీసీఎల్ కార్యాలయంలో మహాధర్నాకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జేఏసీ సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల సమస్యలపై గతంలో ట్రాన్స్‌కో సీఎండీకి పలుమార్లు వినతులు సమర్పించినప్పటికీ పరిష్కారం లభించలేదన్నారు. ఉద్యోగులకు ఈపీఎఫ్ నుంచి జీపీఎఫ్‌కు మార్పు, ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్ అమలు, అన్మాండ్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించడం, పీఆర్సీ కమిటీని వెంటనే ఏర్పాటు చేసి ఉద్యోగులు, ఆర్టిజన్లకు పీఆర్సీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల పరిష్కారంలో ప్రభుత్వం, యాజమాన్యం మొండి వైఖరిని విడనాడి ఉద్యోగ సంఘాలతో చర్చలు జరపాలని కోరారు. విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరించే కుట్ర జరుగుతోందని ఆరోపించిన శ్రీధర్, సంస్థలను ప్రైవేటీకరిస్తే తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటామని హెచ్చరించారు. ఈ నెల 19న హైదరాబాద్‌లో నిర్వహించే మహాధర్నాకు రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు, ఆర్టిజన్, అన్మాండ్ కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్పీడీసీఎల్ జేఏసీ చైర్మన్ రమణారావు మాట్లాడుతూ ఎన్పీడీసీఎల్ పరిధిలోని ఉద్యోగులందరూ మహాధర్నాలో పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు సామ్యా నాయక్, పి. మహేందర్‌రెడ్డి, ఎన్. ఇంద్రసేనారెడ్డి, అజ్మీరా శ్రీరామ్ నాయక్, ఏ. ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు



**అక్షరశక్తి,పరకాల:** ఈ నెల 16న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి హనుమకొండ జిల్లా పరకాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసి, అనంతరం నిర్వహించే బహిరంగ సభలో పాల్గొననున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, సిటీ పోలీస్ కమిషనర్ శ్వేత అధికారులను ఆదేశించారు. శుక్రవారం పరకాలలోని బహిరంగ సభ ప్రాంగణాన్ని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, సీపీ శ్వేత ఐఎస్‌డబ్ల్యూ ఎస్పీ బాషా తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి, ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై సమీక్షించారు.



సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వాటర్‌ప్రూఫ్ టెంట్లు, సభా వేదిక, ప్రజలు మరియు వీఐపీలకు సంబంధించిన ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, పారిశుద్ధ్యం, టాయిలెట్స్ మంచినీటి సరఫరా తదితర ఏర్పాట్లను కలెక్టర్, సీపీ పరిశీలించారు. పర్యటనకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సభా ప్రాంగణంలో పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, విద్యుత్, పార్కింగ్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, వారికి కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ముందస్తుగానే అన్ని పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న, డీసీపీ అంకిత్, జిల్లా అధికారులు, రెవెన్యూ, ఇంజినీరింగ్, మున్సిపల్, పోలీస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.






# స్మార్ట్ రేషన్ కార్డులు..

- పంద్రాగస్టునాడు రేషన్ కార్డుదారులకు పంపిణీ చేయాలి
- రాష్ట్రంలో మొత్తం 3 కోట్ల 42 లక్షల మంది రేషన్ లబ్ధిదారులు
- డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0
- ఏడు రకాల సన్న ధాన్యం సాగును ప్రోత్సహించాలి
- హైదరాబాద్‌ను గ్రీన్ సిటీగా మార్చేందుకు కార్యాచరణ
- సీఎం రేవంత్ అధ్యక్షతన మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు

**అక్షరశక్తి, హైదరాబాద్ :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల శుభ సందర్భంగా తెలంగాణలో రేషన్ కార్డుదారులకు స్మార్ట్ కార్డులను పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గం సమావేశం నిర్ణయించింది. ముఖ్యమంత్రి అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. గతంలో రాష్ట్రంలో 2 కోట్ల 81 లక్షల మంది రేషన్ కార్డు లబ్ధిదారులుంటే, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్తగా రేషన్‌కార్డులు జారీ చేసి 62 లక్షల మందికి లబ్ధి చేకూర్చింది. రాష్ట్రంలో ఈరోజుకు మొత్తం 3 కోట్ల 42 లక్షల మంది రేషన్ లబ్ధిదారులు ఉండగా, వారందరి స్మార్ట్ రేషన్ కార్డుల జారీకి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. గత ఏడాది నిర్వహించినట్లే, ఈ ఏడాది కూడా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 నిర్వహించాలని తీర్మానించింది. ఈ సదస్సును డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు.

ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో సబ్ కమిటీతో పాటు సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని సమావేశం భావించింది. ఈసారి ఇన్వెస్ట్ తెలంగాణ థీమ్‌తో సదస్సు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా భారత్ ఫ్యూచర్ సిటీ ప్రణాళికను ఆవిష్కరిస్తారు. ప్రధానంగా రాష్ట్రంలో డిఫెన్స్, ఏరోస్పేస్, ఫార్మా రంగాల్లో పరిశ్రమలు, పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా సదస్సు నిర్వహిస్తారు.

మంత్రి పొంగులేటి, అడ్లూరితో కలిసి మీడియాతో మాట్లాడుతూ మంత్రిమండలి సమావేశ వివరాలను వెల్లడించారు. వానాకాలం పంటకు సంబంధించి ఏడు రకాల సన్న ధాన్యం సాగును ప్రోత్సహించి, ఆ ఏడు రకాల సాగును పెంచడానికి రైతులకు అవగాహన కల్పించాలని మంత్రిమండలి తీర్మానించింది. యాసంగి ధాన్యం సేకరణలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచింది. ఈసారి గతంలో ఎన్నడూలేని విధంగా 81.16 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులకు కనీస మద్దతు ధర చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేసిన అంశంపై చర్చించింది. అందులో 63.62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కేంద్ర ప్రభుత్వం సేకరిస్తుంది. మిగతా 17.54 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఈ వేలం ద్వారా విక్రయించాలని తీర్మానించింది.

ఇటీవల మొక్కజొన్న వేలంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం రాబట్టుకున్న నేపథ్యంలో ఈ మిగులు ధాన్యానికి కూడా క్వింటాలుకు రూ.2389 బేసిక్ ప్రైస్ నిర్ణయించి, ఈ వేలం (eAuction) ద్వారా ధాన్యం విక్రయించాలని నిర్ణయించారు. రాష్ట్రంలోని ఐటీఐలు, ఏటీసీలు, పాలిటెక్నిక్ కాలేజీలను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తేవడానికి మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ప్రస్తుతం పరిశ్రమల శాఖ పరిధిలో ఉన్న వీటన్నింటినీ ఇకపై శక్తి శాఖ పరిధిలోకి విలీనం చేస్తారు. కొత్తగా ఆదిలాబాద్, నిర్మల్, ముధోల్, బోథ్, సిర్పూర్, గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలో తొలి విడతగా 113 నియోజకవర్గాల్లో వైఐఐఆర్ఎస్ కాంప్లెక్స్ లను నిర్మించగా, ఇప్పటివరకు 86 స్కూల్ కాంప్లెక్స్‌లకు అనుమతులు మంజూరయ్యాయి.

క్యూర్ పరిధిలో కాలుష్యాన్ని నియంత్రించి, హైదరాబాద్‌ను గ్రీన్ సిటీగా మార్చేందుకు రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించింది. హైదరాబాద్‌లో ప్రస్తుతం 18,766 పెట్రోల్, డీజిల్ ఆటోరిక్షాలున్నాయి. వాటిని ఈవీ లుగా మార్చేందుకు రూ. 200 కోట్లతో ప్రత్యేక పథకం (తెలంగాణ ఆటో రిక్షా ఎలక్ట్రిక్ కన్వర్షన్ స్కీమ్) అమలుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద అర్హులైన ఆటో డ్రైవర్లకు ఒక్కో వాహనానికి గరిష్ఠంగా రూ.1 లక్ష 50 వేలు సబ్సిడీ అందిస్తారు. ప్రస్తుతం ఉన్న ఆటోకు విద్యుత్ కిట్ అమర్చుకోవటం లేదా పాత వాహనాన్ని స్క్రాప్ చేసి కొత్త విద్యుత్ ఆటో కొనుగోలు చేసుకునేందుకు ఈ పథకం ద్వారా అవకాశం కల్పించనున్నారు. హైదరాబాద్ సిటీ పరిధిలో ఉన్న కాలుష్య కారక పరిశ్రమలను సిటీ శివార్లకు తరలించేందుకు ఉద్దేశించిన హెచ్ఐఎల్‌టీ పాలసీ దరఖాస్తు గడువును మంత్రిమండలి మరో 3 నెలలు పొడిగించింది. దరఖాస్తుదారుల విజ్ఞప్తుల మేరకు అక్టోబర్ 31 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించింది. మక్తల్‌నారాయణపేటకొడంగల్ ఎత్తిపోతల ఫేజ్ II పనుల కోసం రూ. 2,100 కోట్ల అంచనా వ్యయానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీంతో దాదాపు లక్ష ఎకరాలకు సాగు నీరు, ఆ ప్రాంతంలో తాగు నీరు, పారిశ్రామిక అవసరాలకు ఈ ఎత్తిపోతల నుంచి అందుతుంది. గూడెం దొడ్డి పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు సామర్థ్యాన్ని 1.19 టీఎంసీ నుంచి 15 టీఎంసీలకు పెంచటంతో పాటు సోలార్ విద్యుత్ ఉత్పత్తిపై అధ్యయనం చేసేందుకు కన్సల్టెంట్ నియామకానికి మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

# కాకతీయ మ్యూజికల్ గార్డెన్ రెడీ

**అక్షరశక్తి,హనుమకొండ:** కాకతీయ మ్యూజికల్ గార్డెన్ ఆగస్టు 15వ తేదీ నుంచి ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఈ విషయాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్, కుడా వైస్ చైర్‌పర్సన్ చాహత్ బాజ్‌పాయ్ తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు వాకర్లకు గార్డెన్‌లోకి అనుమతి ఉంటుంది. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సాధారణ సందర్శకులు గార్డెన్‌ను సందర్శించవచ్చు. గార్డెన్ నిర్వహణ, సౌకర్యాల పరిరక్షణ కోసం సందర్శకుల నుంచి కనీస టికెట్ రుసుము వసూలు చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రతిరోజూ సాయంత్రం 7.30 గంటలకు మల్టీమీడియా మ్యూజికల్ షో నిర్వహించనున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి గార్డెన్‌ను సందర్శించి ఆహ్లాదకర వాతావరణాన్ని, సంగీత ప్రదర్శనను ఆస్వాదించాలని కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ప్రజలను కోరారు.




# నిజాయితీకి నిలువెత్తు పురస్కారం

**అక్షరశక్తి, హన్మకొండ :** కాకతీయ యూనివర్సిటీ తెలుగు విభాగంలో గత 16 సంవత్సరాల నుంచి పీజీకి యూజీ కి పాఠ్యాంశాలు బోధిస్తున్న డాక్టర్ మంథని శంకరయ్య కు సురవరం ప్రతాపరెడ్డి విశ్వవిద్యాలయం ఉత్తమ నవల పురస్కారాన్ని ప్రకటించింది. ఇటీవల అతనిపై ఎన్నో ఆరోపణలు వచ్చినప్పటికీ తను తెలుగు భాషకి దళిత జాతికి చేసినటువంటి సాహిత్య సేవను గుర్తించి నేడు తెలుగు విశ్వవిద్యాలయం డాక్టర్ మంథని శంకర్ రాసిన జక్కులు నవలకు ఉత్తమ నవల పురస్కారాన్ని అందజేసింది ఇదే నవలకీ కొలకలూరి విశ్రాంతమ్మ నవలా పురస్కారం లభించింది. రచయితగా రచయితగా నవలాకారుడుగా విమర్శకుడిగా శతక కర్తగా ఎంతో సేవలు అందిస్తూ ఓరుగల్లులోనికి దళిత సాహిత్యానికి మచ్చుతునకగా నిలుస్తున్నారు వీరి కవిత్వంలో నిజాయితీ వీరి రచనల్లో ఉన్నటువంటి వాస్తవికత ఆ రచయిత యొక్క మానసిక పరిస్థితిని పరిశీలిస్తుంది కనుక నిజాయితీ గల రచనలు చేసిన డాక్టర్ మంథని శంకరయ్యకు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వారి పురస్కారం లభించినందున విఆర్.విద్యార్థి, నాగిళ్ళ రామశాస్త్రి, ఆచార్య బన్న అయిలయ్య అభినందించారు. కె.యు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ శాలువాతో సత్కరించారు.కాంట్రాక్టు అసోషియేషన్ బాధ్యులు పూలబుకేతో సత్కరించారు. దళిత సంఘాలు, కె.యు.అధ్యాపకులు, శంకర్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



# కట్ట మైసమ్మ ఆలయ భూములను కాపాడాలి

## గంట రవికుమార్

**అక్షరశక్తి,వరంగల్:** వరంగల్ నగరంలోని గరిబ్‌నగర్‌లో పురాతనమైన, స్థానికుల ఆరాధ్య దైవంగా ఉన్న కట్ట మైసమ్మ దేవాలయానికి చెందిన భూములను పరిరక్షించాలని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ డిమాండ్ చేశారు. దేవాలయ భూములను కబ్జా చేసేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. కట్ట మైసమ్మ ఆలయానికి సంబంధించిన విలువైన భూములపై కొందరు కబ్జాదారులు కన్నేసి, అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని గంట రవికుమార్ ఆరోపించారు. ఈ విషయంపై ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి, సదరు ప్రాంతాన్ని పరిశీలించి దేవాలయ సరిహద్దులను నిర్ధారించి భూములను పరిరక్షించాలని కోరారు. స్థానిక వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రత్యేక చొరవ తీసుకుని వివాదాస్పద ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించాలని ఆయన కోరారు. ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టడంతో పాటు, కట్ట మైసమ్మ దేవాలయ సమగ్ర అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దేవాలయ భూముల పరిరక్షణలో దేవాదాయ శాఖ, స్థానిక అధికారులు నిర్లక్ష్యం వహిస్తే బీజేపీ ఆధ్వర్యంలో భక్తులు, హిందూ సంఘాలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు చేపడతామని గంట రవికుమార్ హెచ్చరించారు. హిందూ దేవాలయాల ఆస్తులను కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని, లేనిపక్షంలో ప్రజా పోరాటాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు మార్టిన్ లూథర్, మాదాసు రాజు, గబ్బెట ప్రవీణ్, ఎరుకల రఘునారెడ్డి, మడిపల్లి నాగరాజు, బొడ్డు రాకేష్, గోడిశాల సూరజ్, మామిడాల సతీష్‌తో పాటు స్థానిక ప్రజలు, హిందూ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.





# ములుగు నియోజకవర్గంలో నీటి సమస్యకు పరిష్కారం

- **108 గ్రామాలు, ఆవాసాల్లో మిషన్ భగీరథ పనులకు ఆమోదం**
- **రూ.20.96 కోట్ల మంజూరు చేసిన ప్రభుత్వం**

**అక్షరశక్తి, ములుగు:** ములుగు జిల్లాతో పాటు మహబూబాబాద్ జిల్లాల్లోని కొత్తగూడెం, గంగారం మండలాలతో కలిపి 108 గ్రామాలు, ఆవాసాల్లో తాగునీటి సౌకర్యాలను మెరుగుపరిచేందుకు మిషన్ భగీరథ పథకం కింద రూ.20.96కోట్లతో చేపట్టనున్న పనులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ జీవో నెం.428ను విడుదల చేసింది. గ్రామాల్లో అదనపు, ప్రత్యామ్నాయ తాగునీటి సౌకర్యాల కల్పనలో భాగంగా ఓవర్‌హెడ్ సర్వీస్ రిజర్వాయర్లు, పైప్‌లైన్లు, బోర్‌వెల్లు తదితర మౌలిక సదుపాయాల నిర్మాణ పనులు చేపట్టనున్నారు. పనులు ప్రారంభించే ముందు భూగర్భ జలాల లభ్యతపై సమగ్ర సర్వే నిర్వహించాలని, సాంకేతిక ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ప్రభుత్వం ఆదేశించింది. అలాగే గ్రామ పంచాయతీలతో సమన్వయం చేసుకుంటూ పనులను నాణ్యతతో, సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించింది. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిధులను మంజూరు చేసింది. పనులు పూర్తయిన అనంతరం ములుగు నియోజకవర్గంలోని గ్రామాలు, ఆవాసాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది.

# మృతుల కుటుంబాలకు అండగా ఉంటా

## చల్లా ధర్మారెడ్డి

**అక్షరశక్తి,గీసుగొండ:** మండలం ధర్మారం గ్రామ బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ పిట్టల రాజు తల్లి ఆగమ్మ, బొడ్డుచింతలపల్లిలో మాదాసి కనకయ్య, కునమల్ల సమ్మక్క, కాటి రాణి ఇటీవలే మృతిచెందగా నేడు వారి బిఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారు.ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమావేసి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే వారి మృతికి గల కారణాలను కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు.

**డోలే రవిని పరామర్శించిన చల్లా..**

గీసుగొండ మండలం ఊకల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు ప్రమాదవశాత్తు చెట్టుపైనుండి కిందపడి గాయాలపాలై ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న డోలే రవి గారిని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారు పరామర్శించారు.ఈ సందర్భంగా వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# అడ్వాన్స్‌గా ఫీజు రీయింబర్స్‌మెంట్

- **ప్రతి ఏటా విద్యార్థుల ఖాతాల్లో నిధులు జమ చేస్తాం..**
- **ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**



**అక్షరశక్తి, హైదరాబాద్ :** విద్యార్థులకు సీఎం రేవంత్‌రెడ్డి శుభవార్త చెప్పారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను ఇకనుంచి ప్రతి ఏటా అడ్వాన్స్‌గా విద్యార్థుల ఖాతాల్లో జమ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం విద్యార్థులు ప్రత్యేకంగా అడగాల్సిన అవసరం లేకుండా, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి డబ్బులను ముందుగానే వారి ఖాతాల్లో జమ చేస్తామని వెల్లడించారు. నెక్లెస్ రోడ్, హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్ ఎదురుగా ఏర్పాటు చేసిన జ్యోతీరావు పూలే, సావిత్రీ బాయి పూలే విగ్రహాలను ముఖ్యమంత్రి ఆవిష్కరించి ఆ మహనీయులకు నివాళులర్పించారు.

ఈ సందర్భంగా హెచ్‌ఎండీఏ మైదానంలో ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "ఫీజులు కట్టలేదని, యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఆపడానికి వీలులేదు. విద్యార్థులు అడక్కుండానే వారి ఖాతాలో డబ్బులు వేస్తాం. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి ఈ విద్యా సంవత్సరం నుంచి ముందస్తుగా బ్యాంకు ఖాతాల్లో సిద్ధంగా పెడుతున్నాం. ఈ విధానాన్ని ప్రక్షాళన చేసి, ప్రతి ఏటా రూ. 2,400 కోట్లు విద్యార్థుల ఖాతాల్లో వేసి ఈ పథకాన్ని మరింత పారదర్శకంగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది" అని తెలిపారు.

"మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. ఒకప్పుడు ఇంజనీరింగ్, డాక్టర్ డిగ్రీ సర్టిఫికెట్ ఉంటే ఉద్యోగాలు వచ్చేవి. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. స్కిల్స్ ఉంటే ఉద్యోగాలు వస్తాయి. అందుకే నర్సరీ నుండి 12వ తరగతి వరకు విద్య, ఆ తర్వాత స్కిల్స్ నేర్పాలి. సాంకేతిక నైపుణ్యం ఉన్న వారికి ఈ సమాజం రెడ్ కార్పెట్ పరుస్తుంది. కేవలం సర్టిఫికెట్ ఉంటే ఉద్యోగం వస్తుందో రాదో.. చెప్పలేం" అని పేర్కొన్నారు. "ప్రభుత్వం సాంకేతిక నైపుణ్యం కోసం సంపూర్ణమైన అవగాహనతో ముందుకు వెళ్తున్నది. ఏటీసీలు, పాలిటెక్నిక్, ఇతర సాంకేతిక నైపుణ్యాలు నేర్చుకోండి. ఆడపిల్లలు నర్సింగ్ చదువుకుంటే రూ. 2 లక్షలతో జపాన్ , జపాన్, సౌత్ కొరియా లాంటి దేశాల్లో ఉద్యోగాలు ఎదురు చూస్తున్నాయి. కులాల మధ్య అంతరాలను తగ్గించడానికి అన్ని వర్గాలు ఒకే చోట కలిసిమెలిసి జీవించడమనే లక్ష్యంతో రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ విధానం ద్వారా విప్లవాత్మకమైన మార్పులు చేస్తున్నాం" వివరించారు.

మహనీయుల స్ఫూర్తితో విద్యలో రాణించడమే కాకుండా సామాజిక చైతన్యంతో, సమాజ అభివృద్ధి కోసం పాటుపడాలన్న ఉద్దేశంతో ఇక్కడ విగ్రహావిష్కరణ చేశామని చెప్పారు.

# ఘనంగా హర్ ఘర్ తిరంగా యాత్ర

**అక్షరశక్తి,వరంగల్:** నగరం మువ్వన్నెల జెండాలతో కళకళలాడింది. బీజేపీ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో పోచమ్మ మైదానం నుంచి వరంగల్ చౌరస్తా, రైల్వే స్టేషన్ వరకు హర్ ఘర్ తిరంగా యాత్రను ఘనంగా నిర్వహించారు. సుమారు 1,500 మంది విద్యార్థులు, యువత, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, దేశభక్తులు జాతీయ జెండాలను చేతబూని ఉత్సాహంగా పాల్గొన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి, జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, వన్నాల శ్రీరాములు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. “భారత్ మాతాకీ జై”, “వందేమాతరం” నినాదాలతో వరంగల్ ప్రధాన వీధులు మార్మోగాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి ఆశయాలను నేటి తరం ఆచరించాలని పిలుపునిచ్చారు. తిరంగా కేవలం జాతీయ పతాకం మాత్రమే కాదని, దేశ చరిత్ర, సమరయోధుల త్యాగాలు, జాతీయ ఐక్యతకు ప్రతీక అని అన్నారు. యువత విద్య, విజ్ఞానం, సాంకేతికతతో పాటు దేశ సేవా భావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటాలని నాయకులు కోరారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా జాతీయ ఐక్యత, సమగ్రత, దేశభక్తి భావాలను ప్రజల్లో మరింత బలోపేతం చేయడమే లక్ష్యమన్నారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ మాచర్ల దీన్ దయాళ్, రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జలగం రంజిత్, రత్నం సతీష్ షా, జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.










# ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో 5వ సంవత్సరం ట్యూషన్ ఫీజు వసూలు చేయరాదు

**అక్షరశక్తి, హనుమకొండ:** ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో ఎంబీబీఎస్ విద్యార్థుల నుంచి అదనపు ఫీజుల వసూళ్లపై మెడికో పేరెంట్స్ అసోసియేషన్ ఆరు నెలలుగా చేస్తున్న పోరాటానికి కీలక ఫలితం లభించింది. పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మల్లోజు సత్య నారాయణ చారి ఆధ్వర్యంలో కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం, తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్ఆర్సీ)లకు పలు మార్లు వినతిపత్రాలు సమర్పించడంతో పాటు ధర్నా నిర్వహించి, హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో టీఏఎఫ్ఆర్సీ ఈ నెల 14న ప్రైవేట్ మైనారిటీ, నాన్‌మైనారిటీ మెడికల్ కళాశాలలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎంబీబీఎస్ కోర్సుకు నిర్ణయించిన ట్యూషన్ ఫీజును 4½ సంవత్సరాల కోర్సు కాలానికి మాత్రమే వసూలు చేయాలని, ఐదో సంవత్సరానికి ట్యూషన్ ఫీజు వసూలు చేయరాదని టీఏఎఫ్ఆర్సీ స్పష్టం చేసింది. 202123 బ్లాక్ పీరియడ్‌కు సంబంధించి నిర్ణయించిన ఫీజును 4½ సంవత్సరాల్లోని తొమ్మిది సెమిస్టర్లకు అనుగుణంగా వసూలు చేయాలని పేర్కొంది.



ఇంటర్న్‌షిప్ సంవత్సరం అకడమిక్ టీచింగ్‌లో భాగం కాదని, అందువల్ల ఆ కాలానికి ట్యూషన్ ఫీజు వసూలు చేయరాదని తెలిపింది. ఇప్పటికే ఐదో సంవత్సరం పేరుతో అదనపు ట్యూషన్ ఫీజు వసూలు చేసి ఉంటే విద్యార్థులకు వెంటనే తిరిగి చెల్లించాలని ఆదేశించింది. అలాగే నిర్ణీత ఫీజు కంటే అదనంగా చెల్లించాలని విద్యార్థులపై ఒత్తిడి చేయడం, ఫీజు చెల్లించకపోతే తరగతులకు అనుమతించకపోవడం, పరీక్ష హాల్‌టికెట్లు నిలిపివేయడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.టీఏఎఫ్ఆర్సీ అనుబంధ పట్టికలో బీ కేటగిరీ విద్యార్థులకు కాలేజీల వారీగా 4½ సంవత్సరాల మొత్తం ఫీజును కూడా స్పష్టం చేసింది. రూ.14.50 లక్షల వార్షిక ఫీజు ఉన్న కాలేజీలో మొత్తం రూ.65.25 లక్షలు, రూ.14 లక్షల ఫీజు ఉన్న కాలేజీలో రూ.63 లక్షలు, రూ.13.90 లక్షల ఫీజు ఉన్న కాలేజీలో రూ.62.55 లక్షలు, రూ.13 లక్షల ఫీజు ఉన్న కాలేజీలో రూ.58.50 లక్షలు, రూ.12.50 లక్షల ఫీజు ఉన్న కాలేజీలో రూ.56.25 లక్షలు, రూ.11.55 లక్షల ఫీజు ఉన్న కాలేజీలో రూ.51.975 లక్షలు మాత్రమే వసూలు చేయాల్సి ఉంటుందని పేర్కొంది. సీ కేటగిరీ విద్యార్థులకు బీ కేటగిరీ ఫీజుకు గరిష్ఠంగా రెండింతల వరకు మాత్రమే ఉండాలని స్పష్టం చేసింది. టీఏఎఫ్ఆర్సీ ఆదేశాలతో విద్యార్థులు, తల్లిదండ్రులకు ఫీజులపై స్పష్టత వచ్చిందని, నిర్ణీత ఫీజుకు మించి ఒక్క రూపాయి కూడా వసూలు చేయకుండా కళాశాలలు ఆదేశాలను అమలు చేయాలని మల్లోజు సత్య నారాయణ చారి కోరారు.

# కాజీపేట ఆర్ఓబీ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

- **పనుల జాప్యంలో అలసత్వాన్ని సహించేది లేదు: జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**

**అక్షరశక్తి,హనుమకొండ:** కాజీపేటలో నూతనంగా నిర్మిస్తున్న రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబీ) పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. శుక్రవారం కాజీపేటలో కొనసాగుతున్న ఆర్ఓబీ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు



ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించుకోవాలని సూచించారు. పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా, సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తూ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పనుల జాప్యంలో అలసత్వాన్ని ఎంతమాత్రం సహించేది లేదని కాంట్రాక్టర్లను హెచ్చరించారు. నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసేలా అధికారులు నిత్యం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆర్అండ్‌బీ ఎస్ఈ సురేష్ బాబు, ఆర్ఓబీ నిర్మాణ పనుల పురోగతిని, ఇప్పటివరకు పూర్తయిన పనులు, కొనసాగుతున్న పనుల వివరాలను కలెక్టర్ కు వివరించారు. ఈఈ దేవిక, కాంట్రాక్టర్లు. తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ధిక్కార స్వరం కాళోజీ

- **సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె. నారాయణ**
- **కాళోజీ కళాక్షేత్రంను సందర్శించిన సిపిఐ నేత నారాయణ**

**అక్షరశక్తి, హనుమకొండ:** తన కాలంతో తెలంగాణ గొంతుకై నిలిచిన ప్రజాకవి, ధిక్కార స్వరం కాళోజీ అని, దోపిడి చేసే ప్రాంతేతరులను దూరం దాకా తన్ని తరుముతం ప్రాంతం వాడే దోపిడి చేస్తే పాతర వేస్తం అనే కాళోజీ కవితలను నిజం చేసి పాలకుల పని తీరును గమనించి అధికార మార్పిడి చేసిన తెలంగాణ ప్రజలని సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె. నారాయణ అన్నారు.శుక్రవారం హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంను సందర్శించిన సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె. నారాయణ, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావుతో



కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా కాళోజీ దుస్తులను, వారు రాసిన కవితల పుస్తకాలను, కళా కళాక్షేత్రంను పరిశీలించి, కాళోజీ విగ్రహం కు శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం నారాయణ మాట్లాడుతూ సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు ఆగస్టు 6వ తేదీ నుండి 14వ తేదీ వరకు కేంద్ర బిజెపి ప్రభుత్వంకు వ్యతిరేకంగా సిపిఐ పాదయాత్రలు చేస్తుందని, శుక్రవారం వరంగల్ సిపిఐ పాదయాత్ర ముగింపు కార్యక్రమానికి రావడం జరిగిందని తెలిపారు. కాళోజీ కళాక్షేత్రం ప్రజాకవి కాళోజీ నారాయణరావు స్మారకంగా హనుమకొండ (వరంగల్ ట్రైసిటీ ప్రాంతం)లో నిర్మించిన బహుళ ప్రయోజన సాంస్కృతిక కేంద్రమని అన్నారు. తాను వరంగల్ వచ్చిన సందర్భంగా కాళోజీ కళాక్షేత్రను చూడాలని అనిపించిందని తెలుపుతూ 2014 సంవత్సరంలో కాళోజీ ఆడిటోరియంకు శిలాఫలకం వేసినప్పుడు తాను రావడం జరిగిందని గుర్తుచేశారు. అప్పుడు కేసీఆర్ పునాది వేసి నత్తనడకన కూడా దీనిని పూర్తి చేయలేక పోయాడని 2024 కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు మేకల రవి, పంజాల రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్ ఎ స్టాలిన్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ల్యాదల్ల శరత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వృత్తివిద్య జూనియర్ కళాశాలలో పచ్చదనం–పరిశుభ్రత కార్యక్రమం



**అక్షరశక్తి,హనుమకొండ:** భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని హనుమకొండలోని ప్రభుత్వ వృత్తివిద్య జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో 'స్వచ్ఛ భారత్ అభియాన్-పచ్చదనం, పరిశుభ్రత' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొని కళాశాల ప్రాంగణంలో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలను తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. మొక్కలకు పాదులు తీసి కళాశాల ఆవరణను పచ్చదనంతో, పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని శ్రమదానం ద్వారా సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వి. రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక బాధ్యతను పెంపొందించడమే ఎన్ఎస్ఎస్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, స్వచ్ఛతను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆర్. ప్రవీణ్ కుమార్, డాక్టర్ సవ్వాసి శ్రీనివాస్, ఇతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల భవన నిర్మాణానికి శ్రీకారం



**అక్షరశక్తి, వరంగల్:** కొత్తూరు గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మహిళా సంఘాల గ్రామైక్య సంఘం భవన నిర్మాణ పనులను శుక్రవారం గ్రామ సర్పంచ్ కందికట్ల స్వప్న సంతోష్ ముగ్గు పోసి ప్రారంభించారు. అనంతరం తిరుమల, పార్వతి గ్రామైక్య సంఘాల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో సర్పంచ్ మహిళా సంఘాలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఐకేపీ ఇన్‌చార్జి ఏపీఎం సీహెచ్. యాదగిరి, పంచాయతీ కార్యదర్శి అస్మా, వార్డు సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, వీఓఏలు, సభ్యులు పాల్గొన్నారు.

## రాయపర్తిలో పీఆర్‌టీయూ సర్వసభ్య సమావేశం

**అక్షరశక్తి,రాయపర్తి:** మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో పీఆర్‌టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షుడు ఆవుల రవీందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరెడ్డి మహేందర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు కటకం రఘు పాల్గొని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గాదె ప్రవీణ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఆవుల రవీందర్ ఎన్నికయ్యారు. నూతన కమిటీకి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎన్. ప్రసాద్ రావు, ఉగ్గే రమేష్, ఎం. వెంకటేశ్వర్లు, ఆర్. వినోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




Printer, Publisher by Palle Ravi Vamshi Mohan on behalf M/s Creative Media Group by Printed at Ramani Web Offset Printers H.No. 8-82/11/1, Autonagar, Bommakal Village, Mdl&Dist: Karimnagar-505001. T.S. Published at H.No. 2-1-14, Saraswathi Nagar, Vidyaranyapuri, Mdl: Hanamkonda, Dist: Warangal-506009. T.S. Editor: Dr PR Vamshimohan.